ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 05.08.2024 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. బంగ్లాదేశ్‌లో తీవ్ర హింస చెలరేగడంతో ఆ దేశ ప్రధానమంత్రి షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేసి, దేశం విడిచిపెట్టి వెళ్ళారు. నిన్న జరిగిన ఘర్షణల్లో 100 మంది మృతి చెందగా, వెయ్యి మందికి పైగా గాయపడ్డారు.
2. ప్రభుత్వం జమ్మూ కాశ్మీర్, లడఖ్ ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తోందని, భవిష్యత్ కాలంలో వారి ఆకాంక్షలు నెరవేరుస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
3. రాష్ట్రాభివృద్ధిలో పాలు పంచుకోవాలని ప్రవాస భారతీయులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.
4. ప్యారిస్ లో ప్రస్తుతం జరుగుతున్న 33వ ఒలింపిక్ క్రీడలను పురస్కరించుకుని ఈరోజు న్యూ ఢిల్లీలో నాలుగు స్మారక తపాలా బిళ్ళలను విడుదల చేశారు.

---------

**NEW BANGLADESH-VIOLENCE**

బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న విద్యార్థుల ఆందోళనల వల్ల హింస చెలరేగడంతో ఆ దేశ ప్రధానమంత్రి షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేసి, మిలటరీ హెలికాప్టర్‌లో దేశం విడిచిపెట్టి వెళ్ళారు. ఆర్మీ చీఫ్ జనరల్ వాకర్-ఉజ్-జమాన్ - ఈరోజు టెలివిజన్ లో మాట్లాడుతూ ఈ విషయాన్ని ధృవీకరిస్తూ, ఒక ప్రకటన చేశారు. దేశాన్ని పరిపాలించడానికి తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడుతుందని చెప్పారు. ఇందుకు తాను పూర్తి బాధ్యత వహిస్తూ, తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు - అధ్యక్షుడితో మాట్లాడతానని ఆర్మీ చీఫ్

చెప్పారు. దేశప్రజలు సహనంతో ఉండాలని, శాంతిని కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఢాకాలోని ప్రధానమంత్రి అధికారిక నివాసం గోనోబాబన్‌పై వందలాది మంది నిరసనకారులు దాడి చేయడంతో ప్రధాని హసీనా సురక్షిత ప్రదేశానికి వెళ్లిపోయారని బంగ్లాదేశ్ మీడియా పేర్కొంది. నిన్న పోలీసులకు, ఆందోళనకారులకు మధ్య జరిగిన ఘర్షణల్లో 100 మంది మృతి చెందగా, 1000 మందికి పైగా గాయపడ్డారు. 1971లో భీకర అంతర్యుద్ధంలో పాకిస్తాన్ నుండి బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యాన్ని కైవసం చేసుకున్న స్వాతంత్ర్య సమరయోధుల బంధువులకు ప్రభుత్వ ఉద్యోగాలలో 30 శాతం రిజర్వేషన్‌ను వ్యతిరేకిస్తూ, విద్యార్థులు నిరసన చేపట్టారు. ఈ వ్యవస్థ వివక్షాపూరితమైనదని, ప్రధాని హసీనా అవామీ లీగ్ పార్టీ మద్దతుదారులకు అనుకూలంగా ఉందని నిరసనకారులు ఆరోపించారు.

**NSD**

**PM-ARTICLES 370 and 35**

ప్రభుత్వం జమ్మూ కాశ్మీర్, లడఖ్ ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తుందని, భవిష్యత్ కాలంలో వారి ఆకాంక్షలు నెరవేరుస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. సామాజిక మాధ్యమంలో మాట్లాడుతూ మోదీ - ఈరోజు ఆగస్టు 5న, దేశ చరిత్రలో ముఖ్యమైన ఘట్టం - ఆర్టికల్ 370, 35 (ఎ) ను రద్దు చేయాలని పార్లమెంటు నిర్ణయించిందని తెలిపారు. జమ్మూ కాశ్మీర్, లడఖ్‌లలో ఈ చర్య ఒక కొత్త పురోగతి, శ్రేయస్సు ప్రారంభ శకానికి నాంది అని అన్నారు. ఆర్టికల్ రద్దుతో అభివృద్ధి ఫలాలు అందుకోలేని - మహిళలు, యువత, వెనుకబడిన, గిరిజన, బడుగు బలహీన వర్గాలకు భద్రత, గౌరవం, అవకాశాలు వచ్చాయన్నారు. అదేవిధంగా, దశాబ్దాలుగా జమ్మూ కాశ్మీర్‌ను పట్టి పీడిస్తున్న అవినీతిని అరికట్టేందుకు ఈ చర్య దోహదపడుతుందని మోదీ అన్నారు.

**NSD**

**RS- RENEWABLE ENERGY**

నూతన పునరుత్పాదక ఇంధన మంత్రిత్వశాఖ పనితీరుపై ఈరోజు రాజ్యసభలో చర్చ జరిగింది. కర్బన ఉద్గారాలను తగ్గించడంతో పాటు విద్యుత్తు లభ్యతకు ప్రభుత్వం హామీ

ఇస్తుందని - బీజేపీ ఎంపీ లక్ష్మీకాంత్ బాజ్ పాయ్ అన్నారు.  2070 నాటికి కర్బన ఉద్గారాలను శూన్య స్థితికి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని లక్ష్మీకాంత్ అన్నారు. బొగ్గు, పెట్రోలియం, గ్యాస్ ఆధారంగా ఇంధన ఉత్పత్తిని తగ్గించడంతో పాటు గ్రీన్ హైడ్రోజన్, సోలార్ వినియోగాన్ని పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు బాజ్ పాయ్  తెలిపారు. 50 లక్షల టన్నుల గ్రీన్ హైడ్రోజన్ సామర్థ్యాన్ని సాధించడమే లక్ష్యంగా కలిగి ఉన్నట్లు కూడా ఆయన తెలిపారు. మరో బిజెపి ఎంపి సుమర్ సింగ్ సోలంకి మాట్లాడుతూ - భారతదేశ విద్యుత్‌కు సౌర, పవనశక్తి సహకారం చెప్పుకోదగిన వృద్ధిని సాధించిందని అన్నారు. ప్రభుత్వ విధానపరమైన చర్యల వల్ల సౌరశక్తి చౌకగా మారిందని అన్నారు.  2010-11లో యూనిట్‌కు సౌరశక్తి 10 రూపాయల 95 పైసలు ఉంటే, 2023-24 నాటికి 2 రూపాయల 60 పైసలకు తగ్గిందని చెప్పారు.  TMC ఎంపీ డెరెక్ ఓబ్రెయిన్ మాట్లాడుతూ - ప్రభుత్వం 'ప్రపంచ స్థాయిలో ఆలోచించాలి, ప్రాంతీయస్థాయిలో వ్యవహరించాలి' అని అన్నారు.  స్థానిక ప్రభుత్వాలు, రాష్ట్ర ప్రభుత్వాలు, సమూహాలు,  ప్రయివేటు రంగం అనే నాలుగు రంగాలతో ప్రభుత్వం సంప్రదింపులు జరపాలని ఆయన సూచించారు.  ప్రభుత్వం గొప్ప ప్రకటనలు చేయడం కంటే విధాన నిర్ణయాలపై దృష్టి పెట్టాలని కూడా ఓబ్రెయిన్ అన్నారు.  YSRCPకి చెందిన S. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ - 2070 నాటికి భారతదేశం కర్బన ఉద్గారాలను శూన్య స్థితికి తీసుకువచ్చేందుకు 10 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడి అవసరం అని అన్నారు.

**NSD**

**NCW-DIGITAL SHAKTI CENTER**

మహిళలపై సైబర్ నేరాలను అరికట్టేందుకు జాతీయ మహిళా కమిషన్ డిజిటల్ శక్తి కేంద్రాన్ని ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభించింది.  ఈ కేంద్రం ప్రత్యేకించి సైబర్ నేరాల గురించి అవగాహన పెంచే లక్ష్యంతో పని చేస్తుంది. ఈ కేంద్రం ఫిర్యాదులను నమోదు చేయడానికి, పరిష్కరించటానికి అవసరమైన సాంకేతిక మద్దతును అందిస్తుంది.  2018లో ప్రారంభించిన డిజిటల్ శక్తి ప్రచారాన్ని విజయవంతం చేయడం ద్వారా సైబర్ నేరాల ఫిర్యాదులను సకాలంలో, సమర్ధవంతంగా పరిష్కరించేందుకు కేంద్రం - నిపుణుల సలహాలు అందిస్తుంది.

డిజిటల్ శక్తి సమాచారం లక్షలాది మంది మహిళలకు చేరిందని జాతీయ మహిళా కమీషన్ - NCW తెలిపింది.

సైబర్ పీస్ ఫౌండేషన్ సహకారంతో - డిజిటల్ శక్తి కేంద్రాన్ని జాతీయ మహిళా కమీషన్ చైర్‌పర్సన్ రేఖా శర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా రేఖాశర్మ మాట్లాడుతూ - భారతదేశంలో సైబర్ నేరాల కేసులు పెరిగాయని, 2021లో 52 వేల 974 ఉండగా , 2022 నాటికి 65 వేల 893కి పెరిగాయని చెప్పారు.

**NSD**

## LS- DAIRYING

2024-25 సంవత్సరానికి మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ మంత్రిత్వ శాఖ నియంత్రణలో ఉన్న నిధుల కోసం డిమాండ్‌లపై లోక్‌సభ ఈరోజు చర్చను చేపట్టింది. బిజెపికి చెందిన దుష్యంత్ సింగ్ మాట్లాడుతూ 2019లో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, ఫిషింగ్ మంత్రిత్వ శాఖలో ఈనాడు 9 కోట్ల మంది లబ్ధి పొందుతున్నారని అన్నారు. ఈ పరిశ్రమ దేశ జిడిపికి 5.5 శాతం వృద్ధిని అందిస్తోందని కూడా అన్నారు. లోక్ సభలో ప్రస్తుతం ఈ విషయంపై చర్చ జరుగుతోంది.

**NSD**

## CM – NRI's

రాష్ట్రాభివృద్ధిలో పాలు పంచుకోవాలని ప్రవాస భారతీయులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రానికి పెట్టుబడలను ఆకర్షించేందుకు అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి నిన్న న్యూజెర్సీ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – తెలంగాణలో పెట్టుబడులు పెట్టవలసిన ఆవశ్యకతను గురించి చెప్పారు. పెట్టిన ప్రతి పెట్టుబడి ద్వారా లాభం ఉంటుందని చెప్పారు. తాను ప్రజలకిచ్చిన వాగ్దానాలకు కట్టుబడి ఉన్నానని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించినట్లు ఒక ప్రకటనలో ఆయన కార్యాలయం తెలియచేసింది. నైపుణ్యాలతో అమెరికా సౌభాగ్యానికి కృషి చేస్తున్న ప్రవాస భారతీయులను ముఖ్యమంత్రి కొనియాడారు. ఇకపై రాష్ట్రంలో కూడా పెట్టుబడులు పెట్టాలని వారిని ఆహ్వానించారు. ఈ

సందర్భంగా రేవంత్ రెడ్డి ఈస్ట్ కోస్ట్ భారతీయ సమాజానికి చెందిన పలువురు నేతలతో సంభాషించారు.

PN

**STAMPS**

ప్యారిస్ లో ప్రస్తుతం జరుగుతున్న 33వ ఒలింపిక్ క్రీడలను పురస్కరించుకుని కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయలు కలిసి ఈరోజు న్యూఢిల్లీలో నాలుగు స్మారక తపాలా బిళ్ళలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో 10 మీటర్ల ఎయిర్ పిస్తోల్ మిశ్రమ బృంద పతక విజేత సరబ్ జ్యోత్ సింగ్, స్టీపుల్ ఛేజ్ అథ్లెట్ సుధాసింగ్, మాజీ క్రికెటర్ ఆకాష్ చోప్రాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.  జావెలిన్ త్రో, ఫీల్డ్ హాకీ, సెయిలింగ్, టేబుల్ టెన్నిస్ లను ప్రతిబింబిస్తూ ఈ స్టాంపులు విడుదలయ్యాయి. కాగా ఈ సందర్భంగా డాక్టర్ మన్సుఖ్ మాండవీయ మాట్లాడుతూ దేశంలో ఖేలో ఇండియా వంటి పలు కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం క్రీడా ప్రతిభను ప్రోత్సహిస్తోందని అన్నారు.

NSD

**LS- DAIRYING**

Lok Sabha today today took up discussion on Demands for Grants under the control of Ministry of Fisheries, Animal Husbandry and Dairying for 2024-25. BJP' Dushyant Singh hailed the government's decision of having a dedicated ministry for animal husbandry, dairying and fishing in 2019. He said that today nine crore people are associated with the milk production in the country. He said, this industry makes a 5.5 percent contribution to the country's GDP. Ther discussion is underway in the lower house.

**PM-ARTICLES 370 and 35**

Prime Minister Narendra Modi has said that the government will keep working for the people of Jammu and Kashmir and Ladakh and fulfil their aspirations in the coming times. In a social media post, Mr Modi said, today on 5th August, the Parliament had decided to abrogate Articles 370 and 35(A), which was a watershed moment in the

nation's history. He said, it was the start of a new era of progress and prosperity in Jammu and Kashmir, and Ladakh. Prime Minister said, the Constitution of India was implemented in these places in letter and spirit, in line with the vision of the great men and women who made the Constitution. He said, with the abrogation security, dignity and opportunity for the women, youth, backward, tribal and marginalised communities came who were deprived of the fruits of development. Mr Modi said, at the same time, it has ensured that corruption, which plagued Jammu and Kashmir for decades, has been kept at bay. <><><>

**NCW-DIGITAL SHAKTI CENTER**

The National Commission for Women has inaugurated the Digital Shakti center to combat cyber crimes against women in New Delhi today. The center is a dedicated facility that aims at raising awareness about cyber crimes. It will provide essential technical support for registering and addressing complaints. The commission emphasised that with the alarming rise in cyber-crimes such as identity theft, cyber stalking, and sexual exploitation, this initiative is crucial in empowering women to navigate and protect themselves in the digital world. It said that building on the success of its Digital Shakti campaign, which was launched in 2018, the center will offer expert guidance to ensure timely and effective resolution of cyber crime complaints. The NCW added that the Digital Shakti campaign has reached millions of women, equipping them with the knowledge and tools to safeguard their digital spaces. The Digital Shakti Center was inaugurated by the National Commission for Women (NCW) Chairperson Ms. Rekha Sharma in collaboration with Cyber Peace Foundation. Addressing the gathering Ms Sharma noted that there has been a surge in cyber crime cases in India, rising from 52,974 in 2021 to 65,893 in 2022. She said that the NCW has also observed an increase in complaints related to cyber crimes against women.

**RS- RENEWABLE ENERGY**

The Rajya Sabha today took up discussion on the working of the Ministry of New and Renewable Energy. BJP MP Laxmikant Bajpayee said that the government is ensuring

electricity availability while reducing carbon emissions. He said the government is committed to achieving zero carbon emissions by 2070. He added that it aims to increase the usage of green hydrogen, solar, and tidal energy while reducing energy production based on coal, petroleum, and gas. The goal is to attain a capacity of 50 lakh tonnes of green hydrogen.

Another BJP MP, Sumer Singh Solanki, said that the contribution of solar and wind energy to India's electricity has seen unprecedented growth. He said that solar energy has become significantly cheaper due to government policy interventions. He said while the cost of solar energy per unit was 10 rupees 95 paise in 2010-11, it has decreased to 2 rupees 60 paise in 2023-24. TMC MP Derek O'Brien said that the government should 'think globally and act locally.' He suggested that the government should consult with four sectors, which are local governments, state governments, communities, and the private sector. Mr. O'Brien also said that the government should focus on policy decisions rather than just making grand announcements. Quoting Niti Aayog, S. Niranjan Reddy of YSRCP highlighted that India would need 10 trillion dollars in investment to achieve its net-zero target by 2070. He stated that 90 percent of this should come from private financing, with the government playing a facilitating role. He stressed the importance of creating an investment-friendly climate. The discussion remained inconclusive. Later, the House was adjourned for the day.

**NEW BANGLADESH-VIOLENCE**

As violence gripped Bangladesh amid ongoing student protests, Sheikh Hasina has resigned as the country's Prime Minister and left the country in a military helicopter. **Confirming it in a televised address to the nation, Army Chief General Waker-Uz-Zaman today announced that an interim government will be formed to run the country. The Army Chief said he is taking full responsibility and would talk to the president to form the interim government. He** urged the countrymen to remain patient and maintain peace. Bangladeshi media reported that PM Hasina left for a "safer place" after hundreds of protestors stormed Gonobhaban -- the official residence of the Prime Minister in Dhaka.

Around 100 people were killed and over 1,000 injured in the clashes that took place between the police and protesters on Sunday.

The students had been protesting against a 30 per cent reservation in government jobs for relatives of freedom fighters who wrested independence for Bangladesh from Pakistan in a bloody civil war in 1971. Protesters argue that this system is discriminatory and favours supporters of Prime Minister Hasina's Awami League party. They advocate for a merit-based system to replace the existing quota.

The quota system, established in 1972 and briefly abolished in 2018. The protests began last month following a High Court order to restore 30 per cent job quotas for descendants of freedom fighters. After the Supreme Court slashed the reservations to 5 per cent on 21st of last month, student leaders put the protests on hold but the demonstrations flared up because the students said the government ignored their call to release all their leaders, making the resignation of PM Hasina their primary demand.